# వృషభరాశి

కృత్తిక - 2, 3, 4 రోహిణి – 1, 2, 3, 4 మృగశిర – 1, 2 పాదములు

ఈ రాశివారికి గురుడు ఉగాది నుండి జూలై 14 వరకు 3వ స్థానములో తామ్రమూర్తి, తదుపరి సంవత్సరము అంతయు రజితమూర్తి గా ఉండును, శని ఈ సంవత్సరము అంతయు 7 వ స్థానములో తామ్రమూర్తిగా, రాహువు ఉగాది నుండి జనవరి 29 వరకు 5 వ స్థానములో, కేతువు 11 వ ఇంట రజిత మూర్తులుగా వుంటారు. తదుపరి సంవత్సరమంతయు రాహువు 4 ఇంట, కేతువు 10 ఇంట రజితమూర్తులు.

ఈ సంవత్సరము అంతయు గురుడు పాపి, శని, రాహువులు శుభులు, నవంబరు వరకు కేతువు శుభుడు. తదుపరి సంవత్సర మంతయు పాపి, మొత్తము మీద ఈ రాశివారికి ఈ సంవత్సరము శుభాశుభములు మిశ్రమముగా వున్నవి. సప్తమ శని సంచారము వలన అనుకున్నంతగా బాగుగా వుండదు. చేపట్టే అన్ని కార్యక్రమములందు ఆచితూచి మొదలుపెట్టుట మంచిది. శారీరకంగా, మానసికముగా ఇంటా బయట అనేక సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది. వృత్తి వ్యాపారములలో కొంత అనుకూలముగా ఉన్నప్పటికీ తరచూ ఋణబాధలు మానసిక ఆందోళనకు గురిచేస్తాయి.

కుటుంబ వ్యవహారములలో దగ్గరవారి మనసునకు ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలి. విదేశీ ప్రయాణము చేయాలనుకునేవారు ఆ ఆలోచనను మానుకొనుట మంచిది. విద్యార్థులు ఏంటో కష్టపడితే తప్ప ఉత్తీర్ణులు కావడము లేదా అనుకున్న ర్యాంకులు సాధించుట జరుగును. ఉద్యోగులకు పై అధికారులచే చీవాట్లు తప్పవు. గృహములోకూడా అంట అనుకూలముగా వుండదు.

ఈ సంవత్సరము ఇనుము, యంత్ర సంభందమైన వ్యాపారులకు కొంత ప్రతిబంధకములు. అధిక ప్రయానములు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాలి. చిరు వ్యాపార సంబందిత వ్యక్తులు తమ సొంతముగా కంటే ఇతరుల సూచనలు, సలహాలు పాటిస్తూ ముందుకు పోవడము మంచిది. న్యాయ సంబంధిత ఉద్యోగులు, వృత్తుల వారికి కొంత వరకు అనుకూలము. ముఖ్యముగా కార్మికులకు యాజమాన్యము వారితో మనస్పర్థల వలన ఆర్థికముగా ఇబ్బంది పడవలసి వస్తుంది. కోర్టు వ్యవహారములందు కూడా అతికష్టము మీద విజయము సాధించగలుగుతారు. విద్యా, వైజ్ఞానిక రంగమువారికి మిశ్రమ ఫలితములు.

ప్రతిదినము శివాలయ దర్శనము, రుద్రపారాయణములు చేయించుకొనుట మంచిది.

www.sakalapoojalu.com